GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్




సంపుటి : 6 | సంచిక : 185 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : ఫిబ్రవరి 20-2024 | పేజీలు : 3

# ఢిల్లీకి మాజీ సీఎం కేసీఆర్..

## పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుపై ఊహాగానాలు

**టి మీడియా, ఫిబ్రవరి 19, హైదరాబాద్ :**

తెలంగాణ పాలిటిక్స్‌లో బ్రేకింగ్ న్యూస్ ఇది. త్వరలో ఢిల్లీకి వెళ్లనున్నారు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారి ఢిల్లీకి వెళుతున్నారు కేసీఆర్. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుపై ఊహాగానాలు వస్తున్నాయి. ఢిల్లీలో కేసీఆర్ ఎవరెవరిని కలుస్తారన్న దానిపై ఉత్కంఠ నడస్తోంది. తాజా రాజకీయాల నేపథ్యంలో కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు వెళ్తుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి ఇప్పుడిప్పుడే బయటికొస్తున్న బీఆర్ఎస్.. లోక్‌సభ ఎన్నికల కోసం ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటికే సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత పార్టీని వీడారు. అయినా సరే.. కార్ ఓవర్‌లోడ్ అయింది కాబట్టి వెళ్లే వాళ్లను ఆపబోం అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చింది బీఆర్ఎస్. వచ్చే లోక్‌సభ ఎన్నికలు బీఆర్ఎస్‌కు చాలా ప్రెస్టేజియస్. కచ్చితంగా గెలవాలి, నిలవాలి. అందుకే, గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలనుకుంటోంది బీఆర్ఎస్ అధిష్టానం. ఇందుకోసం కొత్తవాళ్లకి టికెట్లు ఇచ్చే



ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. లేదా.. సీనియర్లకు లోక్‌సభ బాధ్యతలు అప్పగిస్తే ఎలా ఉంటుందన్న దానిపైనా ఆలోచిస్తోంది. తుంటి ఆపరేషన్ తరువాత కేసీఆర్ కూడా లైన్‌లోకి వచ్చేశారు. నల్లగొండ సభ సూపర్ సక్సెస్ అయిందనే ఉత్సాహంతో ఉంది ఆ పార్టీ. ఓవైపు కేటీఆర్, హరీష్‌రావు నియోజకవర్గాలను చుట్టేస్తున్న వేళ, అసెంబ్లీలో ఈ ఇద్దరూ ప్రభుత్వానికి ధీటుగా సమాధానాలు చెబుతున్న వేళ.. కేసీఆర్ కూడా ఎంట్రీ ఇచ్చారు. ముఖ్యంగా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ సెంటిమెంట్‌ను రగిల్చే వ్యూహాన్ని అనుసరిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇందులో భాగంగానే తెలంగాణ బాపు అంటూ కేసీఆర్‌ను ఫోకస్ చేస్తున్నారంటూ ఓ ఉదాహరణ చూపిస్తున్నారు. మొన్న కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ బాపు అనే స్లోగన్ ఒకటి హైలెట్ అయిందిఈ ఐదేళ్ల పాటు పార్టీని కాపాడుకోవాలంటే మెజారిటీ లోక్‌సభ సీట్లలో గెలవడం బీఆర్ఎస్‌కు చాలా ముఖ్యం. రేపు జాతీయ పార్టీ ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకెళ్లాలన్నా.. అంతా నెంబర్ గేమ్‌లోనే ఉంటుంది. అందుకే, లోక్‌సభ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలవాలనే టార్గెట్ పెట్టుకున్నారు కేసీఆర్. మొన్నటి ఎన్నికల్లో మొత్తం 7 పార్లమెంట్ సెగ్మెంట్లలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు ఆధిక్యత కనిపించింది. అంటే, ఆ ఏడు పార్లమెంట్ స్థానాలపై గట్టిగా ఫోకస్ పెడితే కచ్చితంగా గెలవొచ్చనే భావనలో ఉందీ పార్టీ. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనన్న నినాదం ఈ రెండు పార్టీలను బాగా దెబ్బతీసింది. ఇప్పుడు ఏకంగా పొత్తు వరకు టాపిక్ వెళ్లిపోయింది. బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని బీజేపీ చాలా బలంగా చెబుతోంది. కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్.. వీళ్లంతా పొత్తు ఉండబోదని క్లారిటీ ఇస్తున్నారు. కానీ ఆకస్మాత్తుగా కేసీఆర్ ఢిల్లీ పర్యటన సమాచారంతో మళ్లీ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



## ఏపీ ఎన్నికల్లో తెలంగాణ సీఎం రేవంత్..!

**టి మీడియా, ఫిబ్రవరి 19, హైదరాబాద్ :**

ఏపీలో ఎన్నికల వాతావరణం హీటెక్కుతోంది. ఒక పక్క పొత్తులు ఇంకోపక్క ప్రచారాలు నేతల మధ్య వెలుతున్న మాటలతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు పూర్తిగా హీటెక్కిపోయాయి నువ్వా నేనా అన్నట్లుగా సాగుతోంది. ఇప్పుడు రానున్న ఎన్నికల నేపథ్యంలో ఆంధ్ర సీఎం వైయస్ జగన్ సిద్ధం జనసేన ని పవన్ నేను సిద్ధమే అంటుంటే రా కదలిరా అంటోంది తెలుగుదేశం. యువగళం తో ఆగిపోలేదని శంఖారావం కూడా చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆ బాధ్యతలను తీసుకున్నారు అలానే ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత షర్మిల జోష్ పెంచారు వైయస్ షర్మిల కూడా జిల్లాల వారీగా పర్యటిస్తున్నారు. షర్మిల చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనున్నారని ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ అన్నారు. రేవంత్ రెడ్డి అధికార పార్టీని టార్గెట్ చేస్తారా లేకపోతే ఎంతో ఇష్టమైన చంద్రబాబు పార్టీపై కూడా విమర్శలు గుప్పిస్తారా అనేది చూడాలి.



## మావోయిస్టుల కోటలో తొలిసారిగా ఎగిరిన జాతీయ జెండా..

- హిడ్మా గ్రామంలో పోలీస్ క్యాంప్..

**టి మీడియా, ఫిబ్రవరి 19,సుక్మా :**

హిడ్మా ఈ పేరు వింటేనే దండకారణ్యం ఉలిక్కి పడుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా పోలీసులను ముప్పు తిప్పలు పెడుతూ.. వారికి చిక్కకుండా తన ప్రణాళికలు అమలుచేస్తూ ..తప్పించుకుంటున్న మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత హిడ్మా.. వందలాది మంది సైనికులను హతమార్చిన దేశంలోని మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు జాబితాలో ఉన్న హిడ్మా స్వగ్రామంలో తొలిసారి కేంద్ర బలగాలు పోలీస్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో పువ్వర్తి గ్రామం పూర్తిగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతం%ూ% ఒక్క మాటలో చెప్పాలంటే ఆ ప్రాంతం పోవాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోవాల్సిందే.. కొత్త వ్యక్తులు ఎవరైనా గ్రామ పొలిమేరలో కనిపిస్తే అక్కడి మిలీషియా సభ్యులు అనుమతి లేకుండా అడుగు ముందుకు వేయలేని పరిస్థితి ఒకప్పుడు.. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు, కేంద్ర కమిటీ సభ్యుడు మడివి హిడ్మా స్వగ్రామం పువ్వర్తిలో ఏకంగా భద్రతా బలగాలు మోహరించాయి. పువ్వర్తిలో నక్సల్స్ సాగు చేస్తున్న వ్యవసాయ భూములను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.కాకులు దూరని దండకారణ్యంలో నేడు పోలీసులు అడుగు ముందుకు వేసి రహదారి, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టారు. పువ్వర్తి గ్రామంలో పోలీసు శిబిరం ఏర్పాటు సందర్భంగా సీఆర్పీఎఫ్ డీఐజీ అరవింద్ రాయ్, సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ లు సందర్శించారు..40 సంవత్సారాలు తర్వాత పోలీసులు తొలిసారి జాతీయ జెండాను ఎగుర వేశారు. జాతీయ జెండా ఎగుర వేయడం తమ విజయంగా చెబుతున్నారు పోలీసులు..ఈ గ్రామానికి చెందిన హిడ్మా 1996లో తన 16వ ఏట మావోయిస్టు పార్టీలో చేరి గ్రామ కమిటీ నుంచి సెంట్రల్ కమిటీ మెంబర్ గా అం చెలంచెలుగా ఎదిగాడు.. దాదాపు 45 పైగా దాడుల్లో పాల్గొన్నాడు.. హిడ్మా నేతృత్వంలో తాడిమెట్ల లో జరిగిన దాడిలో 78 మంది జవాన్లు మృతి చెందారు..ఇతనిపై ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించింది.. దట్టమైన దండకారణ్యంలో ఉండే ఈ ప్రాంతం మావోయిస్టులకు పెట్టని కోటగా ఉంది.. హిడ్మా తల్లి నీ కూడా సిఆర్పీఎఫ్ ఉన్నతాధికారులు కలిశారు. ఈ ప్రాంతం లో అభివృద్ధి, మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.. హిడ్మా ఆచూకీ తెలిస్తే తెలపాలని కోరారు. హిడ్మా స్వగ్రామం లో క్యాంపు ఏర్పాటు చేసి., జాతీయ జెండా ఎగర వేయడం తో భద్రతా బలగాలు పై చేయి సాధించినట్లే..

## వనదేవతలను దర్శించుకున్న డిజిపి రవి గుప్తా

- జాతర బందోబస్తు నిర్వహణపై కీలక సూచనలు.

**టి మీడియా, ఫిబ్రవరి 19, ములుగు బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర గౌరవ డిజిపి రవి గుప్తా ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం నందు సమ్మక్క సారళమ్మ జాతర సందర్శించి వనదేవతలకు మొక్కులు చెల్లించారు. అనంతరం నోడల్ అధికారుల సమావేశంలో జాతర సందర్భంగా డీజీపీ గారు ప్రసంగిస్తూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి జాతర సమ్మక్క సారలమ్మ జాతర అని రెండు కోట్లకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రాబోవు నాలుగు రోజులు జాతర నిర్వహణలో చాలా ముఖ్యమని సిబ్బందికి డ్యూటీ పాయింట్ల వద్ద సరైన అవగాహన కల్పించాలని తెలియజేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిర్వహణ జాతర నిర్వహణలో ప్రథమ స్థానం కలిగి ఉంటుందని దానికి అనుగుణంగా సిబ్బందిని కేటాయించి ఎక్కడ కూడా భక్తులకు ఇబ్బందులు కలగకుండా క్రింది స్థాయి సిబ్బందికి పై అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డీజీపీ ఇంటెలిజెన్స్ శివధర్ రెడ్డి ఐ పి ఎస్,వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి ఐ పి ఎస్,ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఐపీఎస్ ఆదిలాబాద్ ఎస్ పి గౌష్ ఆలం ఐ పి ఎస్, రూపేష్ ఐ పి ఎస్ ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ పై ప్రభుత్వం కొరడా

- రాయల్టీ ఎగవేతదార్ల కు చెక్
- తీరు మారని అధికారులు పై చర్యలు

**టి మీడియా, ఫిబ్రవరి 19,హైదరాబాద్:**

రాష్ట్రంలో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ మైనింగ్ దందాను అరికట్టేందుకు రంగం సిద్ధమైంది. లీజు తీసుకున్నది ఒక చోటయితే ఆ చుట్టుపక్కలా తవ్వకాలు సాగిస్తుండటం.. తవ్వితీసిన ఖనిజానికి రాయల్టీ, సీనరేజ్ కట్టకుండా అమ్మేసుకుని సొమ్ము చేసుకుంటుండటం వంటి అక్రమాలు ఏళ్ల తరబడి సాగుతున్నాయి. ఖ'నిజాలను' దాచేసి సాగుతున్న ఈ దందాపై సర్కారు దృష్టి పెట్టింది. ప్రభుత్వ ఖజానాకు వాటిల్లుతున్న నష్టాన్ని గుర్తించి కఠినంగా వ్యవహరించాలని ఆదేశించింది. దీంతో మైనింగ్ అధికారులు గతంలో ఎన్నడూలేని విధంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు. లీజు ప్రాంతాల్లో జరిగిన మైనింగ్‌ను, ఖనిజాల్ని రవాణాచేస్తున్న వాహనాలను విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. దీంతో పలు అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ఫిబ్రవరి తొలి 15 రోజుల్లోనే సగటున రోజుకు 60 చొప్పున కేసులు నమోదయ్యాయి. లీజుదారులు తవ్వితీసిన ఖనిజానికి మేజర్ మినరల్ అయితే రాయల్టీ రూపంలో, మైనర్ మినరల్ అయితే సీనరేజ్ పేరుతో ప్రభుత్వానికి కొంత మొత్తం చెల్లించి వేబిల్లులు తీసుకోవాలి. అయితే పలువురు లీజుదారులు రాయల్టీ, సీనరేజ్ ఎగవేతకు పాల్పడుతూ



ఖనిజాన్ని తీసి అమ్మేసుకుంటున్నారు. అనేక గనుల నుంచి వేబిల్లులు లేకుండానే తరలిస్తున్నట్లు తాజా తనిఖీల్లో బయటపడటంతో.. అధికారులు కేసులు నమోదు చేస్తున్నారు. మరికొన్నిచోట్ల తాము అనుమతి పొందిన లీజుస్థలాన్ని దాటేసి పక్కనున్న ప్రభుత్వభూముల్లో అక్రమంగా కంకర, గ్రానైట్, క్వార్ట్జ్, ఇసుక వంటివాటిని తవ్వుతున్నారు. అనుమతి తీసుకున్నా పరిమితికి మించి తవ్వి తీస్తున్నారు. కొన్నిచోట్ల లీజు గడువు దాటినా యథేచ్ఛగా తవ్వకాలు సాగుతున్నాయి. అక్రమాలకు పాల్పడేవారు ప్రైవేటు నిర్మాణాలకు వాటిని సరఫరా చేస్తున్నారు. ఫిబ్రవరి ప్రారంభం నుంచి అధికారులు తనిఖీలను ముమ్మరం చేశారు. మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో అక్రమ మైనింగ్ తీవ్రత అధికంగా ఉన్నట్లు గనులశాఖ గుర్తించింది. ముఖ్యంగా ఈ జిల్లాల్లోని స్టోన్ క్వారీల నుంచి కంకర తీసి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భవన నిర్మాణాలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. కరీంనగర్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లోనూ అక్రమాలు బయటపడుతున్నాయి.

### అరికట్టేందుకు చర్యలు..

టెక్నాలజీ ద్వారా అక్రమాలను అరికట్టేందుకు గనుల శాఖ సిద్ధమవుతోంది. తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ (టీఎస్ఎండీసీ)లో రిజిస్టర్ చేసుకున్న లారీలకే ఇసుకరీచ్‌ల నుంచి ఇసుకను తీసుకెళ్లడానికి అనుమతిస్తున్నారు. లీజు ప్రాంతాలు, క్వారీల నుంచి ఖనిజాల్ని తీసుకెళ్లే ప్రతి వాహనాన్ని గనులశాఖలో రిజిస్టర్ చేసుకునే నిబంధనను తీసుకురానున్నారు. ఖనిజాల్ని రవాణాచేసే వాహనాలకు జీపీఎస్ పరికరం అమర్చుకోవడాన్ని తప్పనిసరి చేయాలని గనులశాఖ నిర్ణయించింది. ప్రత్యేక యాప్‌నూ తీసుకురానున్నట్లు తెలిసింది. మైనింగ్ లీజు ప్రాంతాన్ని అక్షాంశాలు, రేఖాంశాలతో పక్కాగా గుర్తించేలా జియో కోఆర్డినేట్ చేస్తున్నట్లు ఓ అధికారి తెలిపారు. గని నుంచి ఖనిజాన్ని తీసుకెళ్లే వాహనాల్ని గమ్యస్థానం చేరేవరకు ట్రాకింగ్ చేయబోతున్నట్లు వివరించారు.

## రాహుల్ గాంధీ యాత్రలో పాల్గొనను..

- అఖిలేశ్ యాదవ్ ప్రకటన..

**టి మీడియా, ఫిబ్రవరి 19, ఉత్తరప్రదేశ్ :**



లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విపక్ష ఇండియా కూటమి వరుస షాక్‌లతో ఉక్కిరిబిక్కిరి రాహుల్ గాంధీ యాత్రలో పాల్గొనను.. అఖిలేశ్ యాదవ్ సంచలన ప్రకటన..లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విపక్ష ఇండియా కూటమి వరుస షాక్‌లతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. వరుసగా ఒక్కొక్క పార్టీలు కూటమిని వీడుతుండటం.. పలు పార్టీలు సీట్లపై తేల్చిచెప్పాలని నిలదీస్తుండటంతో కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇప్పటికే.. కూటమిలోని కీలక నేత నితీష్ కుమార్ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమితో జత కట్టగా.. సీట్ల విషయంలో విబేధాలు తలెత్తడంతో బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీపై ఫైర్ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్ లో కాంగ్రెస్‌కు సీట్లు ఇవ్వబోమని ఒంటరిగా పోటీ చేస్తామని స్పష్టంచేశారు. అంతేకాకుండా.. జమ్ముకశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా కూడా పార్లమెంట్ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ ఒంటరిగా పోటీ చేస్తుందని ప్రకటించారు. కశ్మీర్‌లో తమకు ఏ పార్టీతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ కూడా కాంగ్రెస్ తో అంటిముట్టకుండానే వ్యవహరిస్తూ ఒక్కోచోట అభ్యర్థులను ప్రకటిస్తూ వస్తోంది.. పంజాబ్‌లోనూ కూటమితో సంబంధం లేకుండా ఒంటరిగా బరిలోకి దిగుతామని ఆప్ ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్‌లో కూటమితో సంబంధం లేకుండా 16 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ప్రకటించిన సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్.. తాజాగా.. సంచలన వ్యాఖ్యలు చేసి ఇండియా కూటమిని మరోసారి ఇరకాటంలో పడేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ఉత్తర ప్రదేశ్ లో కొనసాగుతోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో సమాజ్‌వాదీ పార్టీ చేరడంపై ఆ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కీలక ప్రకటన చేశారు. సీట్ల పంపకం జరిగితేనే యాత్రలో పాల్గొంటానని తేల్చి చెప్పారు. సీట్ల పంపకం ఇంకా ఖరారు కాలేదని.. ఖరారు అయితేనే పార్టీ చేపట్టిన యాత్రలో పాల్గొంటానని తెలిపారు. సోమవారం సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. పొత్తుకు సంబంధించి ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని, తమకు జాబితా అందిందని తెలిపారు. ఎంపీ సీట్లకు సంబంధించిన జాబితా కూడా ఇచ్చామని చెప్పారు. సీట్ల పంపకం ముగిసిన వెంటనే సమాజ్ వాదీ పార్టీ తమ న్యాయ యాత్రలో చేరుతుందని స్పష్టంచేశారు... అంతకుముందు అఖిలేష్ యాదవ్.. యూపీలోని 80 పార్లమెంట్ స్థానాల్లో 15 సీట్లను మాత్రమే కాంగ్రెస్ కు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు సమాచారం.. దీనిపై కాంగ్రెస్ నిర్ణయం తర్వాత.. తాను ఆలోచిస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. ఇలా.. ఇండియా కూటమిలో.. ఒక్కో రాష్ట్రంలో ఒక్కోతీరులా పరిస్థితి మారిపోయింది.. కీలక పార్టీలన్నీ షాకిస్తుండటంతో ఇండియా కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందా.. అన్న సందేహాలు కూడా కలుగుతుండటం.. చర్చనీయాంశంగా మారింది.

## డెంగ్యూతో బాధపడుతున్న మంత్రి కొండా సురేఖ

**టి మీడియా, ఫిబ్రవరి 19,హైదరాబాద్ :**



తెలంగాణ అటవీ, దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ అస్వస్థతకు గురయ్యారు. డెంగీ జ్వరంతో ఆమె బాధపడుతున్నారు. తన మంత్రిత్వ శాఖల కార్యక్రమాలను హైదరాబాద్ లోని తన నివాసం నుంచే ఆమె పర్యవేక్షిస్తున్నారు. జ్వరంతో గత ఐదు రోజులుగా ఆమె బాధ పడుతున్నారు. జ్వరం తగ్గక పోవడంతో వైద్యులు పరీక్షలు నిర్వహించగా డెంగీ అని బయటపడింది. జ్వరంతో బాధ పడుతూనే మేడారం జాతర పనుల పురోగతిని, ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. అవసరమైన సలహాలు ఇస్తున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో ఆమె పూర్తిగా కోలుకుంటారని వైద్యులు తెలిపారు.

## ఎవరితో పొత్తు లేదు.. ఒంటరిగానే పోరు

- బీఎస్పీ నేత మాయావతి

**టీ మీడియా, ఫిబ్రవరి 19, లక్నో:**



బీఎస్పీ నేత మాయావతి క్లారిటీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరి పోరు చేయనున్నట్లు వెల్లడించారు. ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదన్నారు. తమ పార్టీ స్వంతంగానే ఎన్నికల బరిలో దిగుతుందన్నారు. ఎన్నికల వేళ వస్తున్న ఊహాగానాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె తమ పార్టీ కార్యకర్తలను హెచ్చరించారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఆమె దీనిపై ఓ పోస్టు చేశారు. తమ పార్టీపై కొందరు పొత్తు గురించి రూమర్లు చేస్తున్నారని, అంటే తమ ప్రమేయం లేకుండా ఎవరి గెలువరన్న విషయం స్పష్టం అవుతోందని ఆమె అన్నారు. ప్రజల ప్రయోజనం, సంక్షేమం కోసం రాబోయే ఎన్నికల్లో ఒంటరిగానో పోటీ చేయనున్నట్లు మాయావతి తెలిపారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీతో బీఎస్పీ పొత్తు పెట్టుకున్న విషయం తెలిసింద

## గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు చేసిన టీఎస్‌పీఎస్సీ

**టీ మీడియా, ఫిబ్రవరి 19, హైదరాబాద్ :**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకున్నది. గ్రూప్-1 నోటిఫికేషన్‌ను సోమవారం రద్దు చేసింది. ఈ మేరకు నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ వెబ్‌నోట్‌ను విడుదల చేసింది. 2022 ఏప్రిల్‌లో 503 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. పేపర్ లీకేజీ కారణంగా ఒకసారి ప్రిలిమ్స్‌ను టీఎస్‌పీఎస్సీ రద్దు చేసింది. రెండోసారి ప్రిలిమ్స్ నిర్వహించగా హైకోర్టు రద్దు చేసింది. సరైన నిబంధనలను పాటించకపోవడంతో రెండోసారి ప్రిలిమ్స్‌ను రద్దయ్యాయి. ఇటీవల మరో 60 గ్రూప్-1 పోస్టులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. గత నోటిఫికేషన్‌లో ఇచ్చిన 503 పోస్టులతో పాటు కొత్తగా కలిపి 60 పోస్టులు కలిపి మొత్తం 563 పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చేందుకు కమిషన్ యోచిస్తున్నది.

## అప్పటి వరకు బస్సుల కొరత తప్పదు

• మంత్రి పొన్నం ప్రభాకర్



**టీ మీడియా, ఫిబ్రవరి 19, రాజన్న సిరిసిల్ల :**
ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం బోయి నపల్లి మండల కేంద్రంలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. రానున్న రోజుల్లో డబల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేస్తామన్నారు. ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. గాంధీజీ, ఛత్రపతి శివాజీల ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమ్మక్క, సారలమ్మ జాతరకు ఆరు వేల బస్సులు కేటాయించామని పేర్కొన్నారు. అందుకే గ్రామాల్లో ఈ నెల 25 వరకు బస్సుల కొరత ఉంటుందని తెలిపారు. నేను ఎంపీగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి నేటికీ కనిపిస్తుందని చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జగ జ్యోతి



**టి మీడియా, ఫిబ్రవరి 19, హైదరాబాద్ :**
హైదరాబాద్ : మాసబ్‌ట్యాంక్‌లోని ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కే జగ జ్యోతి ఏసీబీ ధికారులకు పట్టుబడ్డారు. ఓ కాంట్రాక్టర్ నుంచి రూ. 84 వేలు లంచం తీసుకుంటుండగా ఆమెను అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె కార్యాలయంతో పాటు ఇంట్లో సోదాలు నిర్వహించారు. జగ జ్యోతిని కోర్టులో హాజరు పరుస్తామని అధికారులు పేర్కొన్నారు.

## శిశువు కిడ్నాప్ కేసును ఛేదించినపోలీసులు



**టి మీడియా, ఫిబ్రవరి 19, కరీంనగర్ :**
మాతాశిశు కేంద్రం నుంచి అపహరణకు గురైన శిశువు కేసును 24 గంటల్లోనే పోలీసులు ఛేదించారు. మూడు రోజుల పసికందును ఎత్తుకెళ్లారని ఆ పాప పేరెంట్స్ నిన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం ఉదయం 10 గంటలకు చోటు చేసుకున్న ఘటనపై ఫిర్యాదు అందుకున్న వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు%ాౄ% పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ సమీపంలో కిడ్నాపర్‌ను పట్టుకొని బిడ్డను తల్లి చెంతకు చేర్చారు. బాధిత కుటుంబానికి చెందిన పదేళ్ల బాలుడిని మచ్చిక చేసుకున్న మహిళా కిడ్నాపర్ %ాౄ% శిశువును ఎత్తుకెళ్లింది. ఎవరికీ అనుమానం రాకుండా బాలుడిని తన వెంట తిప్పుకుని ఆస్పత్రి ఆవరణలోనే కొద్ది సేపు సంచరించింది. ఆ తర్వాత బస్టాండ్‌కు చేరుకొని అక్కడి నుంచి జమ్మికుంటకు వెళ్లింది. అక్కడి నుంచి పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ సమీపంలోని ఓ గ్రామానికి చేరుకుంది. పోలీసులు అక్కడి నుంచి కరీంనగర్‌కు తీసుకొచ్చి తల్లికి అప్పగించారు. దీంతో పాప తల్లిదండ్రులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

• యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు



**టీ మీడియా, ఫిబ్రవరి 19, వనపర్తి బ్యూరో :**
హన్వాడ మండలం వేపూరు గ్రామం చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వేపూరు గ్రామ యువకులు మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ అఖండ హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన ధీరుడు అని కొనియాడారు. యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాయితాల మధు మాట్లాడుతూ రక్తదానం మహాదానం. ఒకరు రక్తదానం చేయడం వల్ల ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చు అని అలాగే 18 సంవత్సరాలు నిండిన ఆరోగ్యవంతమైన యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడాలని తెలియజేశారు. కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, వేపూరు గ్రామ యువకులు రెడ్ క్రాస్ ల్యాబ్ టెక్నీషియన్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ 394వ జయంతి వేడుకలు



**టి మీడియా, ఫిబ్రవరి 19, ఎండపల్లి :**
ఎండపల్లి మండల కేంద్రంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలొ అధ్యక్షుడు డాక్టర్ దాసరి నగేష్ ఉపాధ్యక్షుడు బొంగాని తిరుపతి, సభ్యులు రాజేందర్, సుధీర్, రవి, ప్రశాంత్, రవి, అంజి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల వేతనాలు ఒకటో తారీఖున చెల్లించండి



**టి మీడియా, ఫిబ్రవరి 19, హైదరాబాద్ :**
సకాలలంలో వేతనాలుపడక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, అంగన్‌వాడీలకుసకాలంలో జీతాలు చెల్లించాలని (మినీ) అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆడెపు వరలక్ష్మిఅన్నారు. ఈ మేరకు సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కాంతి వెస్లీని కలిసి వినతి పత్రం అందజేశారు. గత రెండు నెలలుగా గౌరవ వేతనాలు పడక అంగన్‌వాడీ టీచర్లు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి నెల ఒకటో తేదీనే గౌరవ వేతనం, ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్నట్లుగా అదే రోజు చెల్లించాలని వారు కమిషనర్‌ను కోరారు. కాగా, బడ్జెట్ కారణంగా వేతనాలు ఆలస్యం అయిందని ఈ వారం రోజుల్లో వేతనాలు అందరికి వేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు కోయేటి రేణుక, బానోత్ లత, తదితరులు పాల్గొన్నారు.


## శివుని అభిషేకం కార్యక్రమం పాల్గొన్న మాజీ మంత్రి

• డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 19, వనపర్తి బ్యూరో :**
శ్రీ చింతల హనుమాన్ ఆంజనేయ స్వామి దేవాలయంలో శివ స్వాముల కమిటీ పిలుపు మేరకు ఎఐసిసి కార్యదర్శి మాజీ మంత్రి సోమవారం ఉదయం ఐదు గంటలకు శివునికి అభిషేకం చేయడం జరిగింది. అభిషేకం అనంతరం శివ స్వాములను ఉద్దేశించి డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ గురు స్వాములు, ధర్మయ్య గురుస్వాములు, శాంతయ్య గురుస్వామి, మురళి గురుస్వామి, మత్స్యకార జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య గురుస్వామి, చంటి గురు స్వామి, బాలు, గురుస్వామి పాల్గొన్నారు. అదేవిధంగా దాదాపు 300 మంది శివస్వాములు పాల్గొని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కి ఆశీర్వాదం తెలియజేసినారు.

## విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి పొన్నం



**టి మీడియా, ఫిబ్రవరి 19,రాజన్న సిరిసిల్ల:**
జిల్లాలో రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా బోయినపల్లి మండలం నిలోజిపల్లిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ ,మహాత్మా గాంధీ విగ్రహాలను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తదితరులు పాల్గోన్నారు.

## ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**టీ మీడియా పిబ్రవరి 19:ఎండపల్లి**
మండలంలోని రాజారాం పల్లి లొ వివేకానంద కూడలి వద్ద, గోపినవేణి గంగాచలం ఆధ్వర్యంలో యువకులు ఛత్రపతి శివాజీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాచలం మాట్లాడుతూ ఛత్రపతి పోరాట విరుడని హిందూ ధర్మాన్ని ప్రపంచ దేశాలకు చాటిన మహనీయుడు అని అన్నారు ఈ కార్యక్రమం లొ గ్రామ యూవకులు తదితరులు పాల్గొన్నారు.

# 'సార్ మమ్మల్ని ఆదుకోండి..'

• సీఎం రేవంత్‌కు 2008 డీఎస్సీ అభ్యర్థుల అభ్యర్థన..

**టి మీడియా, ఫిబ్రవరి 19, హైదరాబాద్ :**
2008లో నాటి రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6వ తేదీన 35 వేల పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించింది. ఎస్జీటీ పోస్టులను కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేస్తామని, బీఈడీ, డీఈడీ అభ్యర్థులు అర్హులని చెప్పింది. సుమారు 50 రోజుల తర్వాత ఎస్జీటీ పోస్టుల్లో 30 శాతం డీఈడీ అభ్యర్థులకు కేటాయిస్తూ 2009 జనవరి 29వ తేదీన జీవో నంబర్ 28ను తీసుకొచ్చింది. బీఈడీ అభ్యర్థులు కోర్టుకు వెళ్లగా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం నియమించిన కేబినెట్ సబ్ కమిటీ కూడా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని సూచించింది. దీంతో నోటిఫికేషన్ ప్రకారమే ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం 2010 జూన్ 21న.. జీవో 27ను విడుదల చేసింది. దీని ప్రకారం అధికారులు నియామక కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించారు.
జిల్లాల వారీగా కామన్ మెరిట్ ప్రకారం ఎంపికైన అభ్యర్థుల జాబితాను అధికారులు ప్రకటించారు. 2009 జూన్ 27వ తేదీన కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా మొదలైంది. డీఈడీ అభ్యర్థులు పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా.. జూన్ 28న కౌన్సిలింగ్‌పై స్టే విధించింది. జీవో 28 ప్రకారం 30 శాతం కోటా కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. దీంతో అధికారులు కౌన్సిలింగ్ నిలిపివేశారు. ఆ తర్వాత 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కొత్త మెరిట్ లిస్టు విడుదల చేసి 2010లో ఉద్యోగాలు ఇచ్చారు. దీంతో మంచి మార్కులు సాధించినా ఉద్యోగం రాక ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 3500 మంది బీఈడీ అభ్యర్థుల కలలు కుప్పకూలిపోయాయి. ఇందులో తెలంగాణ అభ్యర్థులు 1200 మంది వరకు ఉన్నారు. అప్పటి నుంచి వారు తమకు న్యాయం చేయాలని ప్రభుత్వం చుట్టూ.. కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ధర్నాలు, రాస్తా రోకోలు, నిరాహార దీక్షలు.. ఇలా అన్ని ప్రయత్నాలు చేశారు. 2013 జూలై 15న సుప్రీంకోర్టు బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యోగాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. అయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే న్యాయం చేస్తామని చెప్పి ఇందిరా పార్కులో హామీ ఇచ్చిన టీఆర్ఎస్.. అధికారంలోకి వచ్చాక మాట మార్చింది. 2016 జనవరి 3వ తేదీన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా బీఈడీ అభ్యర్థుల ప్రతినిధులను సచివాలయానికి పిలిపించుకున్నారు. వారికి జరిగిన అన్యాయాన్ని వారం రోజుల్లోగా సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పని పూర్తయ్యే వరకు ఇక్కడే ఉండాలంటూ మంజీరా గెస్ట్ హౌస్‌లో సదుపాయం కల్పించాలని చెప్పారు. ప్రతినిధుల బృందం దాదాపు వారం రోజుల పాటు మంజీరా గెస్ట్ హౌస్‌లో ఉండి ఎదురు చూశారు. కానీ హామీ అమలు చేయలేదు. ఆ తర్వాత వరంగల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కూడా నష్టపోయిన బీఈడీ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు.



2017 ఫిబ్రవరి 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో జస్టిస్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని బెంచ్, 27 సెప్టెంబర్ 2022న హైకోర్టు ధర్మాసనం బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా తీర్పునిచ్చాయి. పిటిషనర్లకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించింది. అయినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదు. తాజాగా ఈనెల 8వ తేదీన రాష్ట్ర హైకోర్టు డీఎస్సీ 2008 బాధితుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలని గురువారం తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుతం ఖాళీల్లో వారిని భర్తీ చేయండి లేదా.. నష్టపోయిన బీఎడ్ అభ్యర్థులకు ఏపీలో మాదిరిగా కనీసం కాంట్రాక్ట్ పద్దతిలో అయినా ఉద్యోగాలు ఇవ్వండని ఆదేశించింది. ఏపీలో దాదాపు రెండున్నర సంవత్సరాల కింద డీఎస్సీ 2008 బాధితులకు కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చారు. తాజా తీర్పు ప్రకారం మరో 50 మందికి పోస్టింగ్స్ ఇచ్చారు. దాదాపు 15 సంవత్సరాలుగా న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వమైనా తమకు న్యాయం చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.





## సేవాలాల్ చూపిన మార్గంలోనడవాలి

• మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**టి మీడియా, ఫిబ్రవరి 19, కూసుమంచి :**
శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో నడుస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కూసుమంచిలో జరిగిన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని సంత్ సేవాలాలల్ మహరాజు చిత్రపటానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ 285 వ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. చిన్నతనం నుండే సేవాగుణం అలవర్చుకొని నలుగురికి సహాయపడేవారన్నారు. లిపిలేని బంజారాల భాషను ఒక పద్దతిగా మార్చారని, 10 కోట్ల బంజారా ప్రజలు ఎక్కడ్కెనా ఒకే రకంగా మాట్లాడుకోగలుగుతున్నారన్నారు. తమ కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో బంజరాలు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారని మంత్రి తెలిపారు. సంత్ సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని, మానవ హింస, మద్యం, ధూమపానం లాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారన్నారు. సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సంత్ సేవాలాల్ అని మనిషి మనీషిగా ఎలా ఎదగాలో తెలియచెప్పారన్నారు. ఆదర్శవంతమైన ఆయన జీవితాన్ని అందరూ ఆచరించాలని ఆయన జయంతి, వర్ధంతులను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.
కార్యాక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జి.గణేష్, మండల ప్రత్యేక అధికారి కె.శ్రీరామ్, గిరిజన సంక్షేమ శాఖ డి.డి విజయలక్ష్మి, కుసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయ పాలెం, నేలకొండపల్లి తహశీల్దారు సురేష్, రాంప్రసాద్, రామకృష్ణ, గౌరీ శంకర్, కూసుమంచి ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, ఇర్గేషన్ ఇఇ వెంకటేశ్వరరావు, నాయకులు ధరావత్ రాంమూర్తి, తేజావత్ భాస్కర్, జర్పుల బద్రు, నరేష్, భూక్యా సురేష్, బోడా మంగిలాల్, భూక్యా చంద్రు, స్థానిక ప్రజాప్రతినిధులు రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మినారాయణ మద్దినేని సర్ణకుమారి తదితరలు పాల్గొన్నారు.

## యువత ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలి

• వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్




**టీ మీడియా,ఫిబ్రవరి 19, వనపర్తి బ్యూరో :**
ఏప్రిల్ 1-2024 నాటికి 18 సంవత్సరాల వయసు పూర్తికానున్న ప్రతి యువత ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన ఎలక్ట్రో అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు. అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్లను సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ రూపొందించిన తుది జాబితా విడుదల తర్వాత ఆయా జిల్లాలలో భారీగా కొత్త ఓటర్లు నమోదు తొలగింపు కొరకు దరఖాస్తులు రావటం పై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆరా తీశారు. పార్లమెంట్ ఎన్నికలకు తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని ఎన్నికల సిబ్బంది వివరాలు తీసుకుని ఎపిక్ నెంబర్ తో సహా ఆన్లైన్లో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. పోస్టల్ ఓట్లకు ఈ వివరాలు ఉపయోగపడతాయని తెలిపారు అగ్జ లరీ పోలింగ్ స్టేషన్లో అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఓటర్ జాబితాను పరిశీలించుకుని తమ పేరు ఉందా లేదా ఏదైనా తప్పులు ఉన్నాయా పరిశీలించుకోవాలి అన్నారు. కొత్తగా ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసుకున్న వారికి ఎపిక్ కార్డుల ముద్రణకు పంపడం జరిగిందని పోస్ట్ ద్వారా వారి ఇంటికి చేరుతాయని తెలిపారు. ఒకవేళ ఎవరిదైనా ఎపిక్ కార్డ్ పోగొట్టుకొని ఉంటే వారం 8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. చనిపోయిన ఓటర్లు లేదా డూప్లికేట్ ఓటర్లు ఉంటే సంబంధిత బిఎల్ఓ లకు. లేదా మండల తాసిల్దార్ కు ఫారం 7 ద్వారా దరఖాస్తు చేయాలని సూచించారు. వనపర్తి జిల్లాలో తుది ఓటరు జాబితా విడుదల చేసిన తర్వాత ఇప్పటివరకు4431 దరఖాస్తులు వచ్చాయి అని ఇందులో ఫారం6.7.8. ఉన్నట్లు తెలియజేశారు ప్రతి దరఖాస్తును ఏ. ఎల్. ఆర్. ఓ. స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్హత ఉన్న వాటికి జాబితాలో చేర్చడం డూప్లికేట్. మరణించిన పోలింగ్ స్టేషన్ మార్పులను పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఈవీఎం మొదటి స్థాయి పరిశీలన పూర్తి చేసుకోవడం జరిగిందని ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అదనపు రెవిన్యూ కలెక్టర్ నాగేష్, వనపర్తి జిల్లా లోకల్ బాడీస్ కలెక్టర్ సంజిత్ గంగ్వార్, వనపర్తి ఆర్డిఓ పద్మావతి, వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్, కలెక్టర్ సిసి కిరణ్ కుమార్ రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టరేట్ సి సెక్షన్ అధికారి రమేష్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## గుడుంబాను అరికట్టి, బెల్ట్ షాపులను ఎత్తివేయాలి

• వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



**టి మీడియా, ఫిబ్రవరి 19, పెద్దపల్లి :**
పెద్దపల్లి జిల్లా మంథని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి హనుమాన్ నాయక్ కు మంథని డివిజన్ లో గుడుంబాను అరికట్టి, బెల్ట్ షాపులను ఎత్తివేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ... మంథని డివిజన్లో నాటుసారా, గుడుంబా ఏరులై పారుతోందని, విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు నడుస్తున్నాయని అన్నారు. ప్రజలు గుడుంబాకు బానిసై తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారా ని ఆవేదన వ్యక్తం చేశారు యువత, మద్యానికి బానిసై తమ అమూల్యమైన భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు. గుడుంబా, మద్యం వలన జనాలు పిట్టల్ల రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని నియంత్రించడంలో ఎక్సైజ్ అధికారులు వైఫల్యం చెందారని అన్నారు. ఎక్సైజ్ అధికారులకు గుడుంబా, బెల్ట్ షాపులపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని విమర్శించారు. మంథని డివిజన్ లో గుడుంబాను అరికట్టి, బెల్ట్ షాపులను ఎత్తివేయడంలో తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట సామాజిక కార్యకర్త కదారి సతీష్ ఉన్నారు.

## 563 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల




**టి మీడియా, ఫిబ్రవరి 19, హైదరాబాద్ :**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. 563 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 23 నుంచి మార్చి 14 వరకు ఆన్‌లైన్‌లోదరఖాస్తులు స్వీకరించనున్నారు. గతంలో విడుదల చేసిన పాత నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ టీఎస్‌పీఎస్సీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. 2022 ఏప్రిల్‌లో 503 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. పేపర్ లీకేజీ కారణంగా ఒకసారి ప్రిలిమ్స్‌ను టీఎస్‌పీఎస్సీ రద్దు చేసింది. రెండోసారి ప్రిలిమ్స్ నిర్వహించగా హైకోర్టు రద్దు చేసింది. సరైన నిబంధనలను పాటించకపోవడంతో రెండోసారి ప్రిలిమ్స్‌ను రద్దయ్యాయి. ఇటీవల మరో 60 గ్రూప్-1 పోస్టులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. గత నోటిఫికేషన్‌లో ఇచ్చిన 503 పోస్టులతో పాటు కొత్తగా కలిపి 60 పోస్టులు కలిపి మొత్తం 563 పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆన్‌లైన్‌లో అప్లికేషన్ల దరఖాస్తుల స్వీకరణ ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14వ తేదీ వరకుఅప్లికేషన్లు ఎడిట్ చేసుకునే అవకాశం- మార్చి 23 నుంచి 27 వ తేదీ వరకు ప్రిలిమినరీ పరీక్ష మే/జూన్ 2024మెయిన్స్- సెప్టెంబర్/అక్టోబర్ 2024

## మూసి నది అబివృద్ధి కి చర్యలు

• అధికారులు కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



**టి మీడియా, ఫిబ్రవరి 19,హైదరాబాద్:**
మూసీ నదీ పరివాహక ప్రాంత అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. నానక్‌రామ్‌గూడలోని హెచ్ఎండీఏ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. మూసీ అభివృద్ధి ప్రక్రియ వీలైనంత త్వరగా ప్రారంభించాలని అధికారుల్ని ఆదేశించారు. మొదట మూసీ నది శుద్ధి చేపట్టాలని అధికారులకు సూచించారు. చారిత్రక కట్టడాలను కలుపుతూ మూసీ అభివృద్ధి ఉండేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. అధికారులకు పని విభజన చేసి అభివృద్ధిపై కసరత్తు వేగవంతం చేయాలని చెప్పారు.

### దిల్లీకి సీఎం రేవంత్.. మంత్రులు

సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో దిల్లీకి బయలుదేరి వెళ్లారు. సీఎంతోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు ఉన్నారు. లోక్‌సభ ఎన్నికలు, మంత్రివర్గ విస్తరణ ఉంటుందనే వార్తల నేపథ్యంలో సీఎం దిల్లీ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.

## గొర్రెల స్కామ్ కేసులో ఏసీబీ దర్యాప్తు వేగవంతం




**టి మీడియా, ఫిబ్రవరి 19,హైదరాబాద్ :**
గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం స్కామ్ కేసులో ఏసీబీ దర్యాప్తును వేగవంతం చేసింది. కాంట్రాక్టర్ మోహియుద్దీన్ 120యూనిట్ల గొర్రెలను ఏపీకి చెందిన రైతుల దగ్గర కొనుగోలు చేసి.. రూ.2 కోట్ల10లక్షల రైతులకు చెల్లించకుండా తన బినామీ ఖాతాలోకి మళ్లించారు. ఇందులో కాంట్రాక్టర్ కు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లు విక్రమ్, శివ సాయిలు సహకరించారు.

## శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే




**టి మీడియా, ఫిబ్రవరి 19,గద్వాల:**
నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో ఉప్పేర్ గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నూతన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూల దండలు వేసి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గద్వాల నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 397వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా ఉప్పేర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఇంటర్మీడియట్ హాల్ టికెట్స్ విడుదల

**టి మీడియా, ఫిబ్రవరి 19,హైదరాబాద్ :**
తెలంగాణ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష హాల్ టిక్కెట్లు నేడు విడుదల చేశారు. హాల్ టిక్కెట్లు ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. మొదటి సంవత్సరం విద్యార్థులు %జుూాజ% లేదా మొదటి సంవత్సరం హాల్ టికెట్ నంబర్‌తో థియరీ పరీక్ష హాల్ టిక్కెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రెండవ సంవత్సరం వారు మొదటి సంవత్సరం లేదా రెండవ సంవత్సరం హాల్ టిక్కెట్ నంబర్‌తో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్ టిక్కెట్లలో ఫోటోలు, సంతకాలు ఇతర సవరణలను కళాశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లి వాటిని సరిదిద్దుకునే సౌకర్యం ఉంది. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, ఫిబ్రవరి 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనన్నారు. ఆయా తేదీలలో ప్రతిరోజూ ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఈ ఏడాది 9.8 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్నారు.

## కాక ఫౌండేషన్ నుండి సమ్మక్క సారలమ్మ ఆలయానికి బోర్ వెల్ మంజూరు



**టీ మీడియా, పిబ్రవరి 19, జగిత్యాల :**
ధర్మారం మండల కేంద్రంలో ని సమ్మక్క సారలమ్మ ఆలయానికి బోర్ వెల్ మంజూరు చేసిన చెన్నూరు ఎమ్మెల్యే కాక ఫౌండేషన్ చైర్మన్ వివేక్ వెంకటస్వామి, రెండేళ్లకోసారి ఎంతో వైభవంగా జరుపుకునే సమ్మక్క సారక్క పండుగకు త్రాగునీరు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు అని ధర్మారంకు చెందిన సమ్మక్క ఆలయ కమిటీ చైర్మన్ మెడవెని తిరుపతి, ఓరం చిరంజీవి, కాక పౌండేషన్ సభ్యులు కాడే సూర్యనారాయణ, కరేటి వేణు,కాంపెల్లి రాజేశం,నూనె వెంకట నర్సు,నున్సవత్ బాలు నాయక్,సోగాల మురళి, కోరగా వెంటనే స్పందించి బోరువెల్ మంజూరు చేశారు.ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మ్మక్క సారక్క ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.